క్లుప్తంగా

గల్ఫ్ కార్మికులకు అండగా ప్రవాసీ ప్రజావాణి

ముస్తాబాద్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రవాసీ ప్రజావాణిని హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిందని ఎన్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ తెలిపారు. జిల్లా నుంచి పలువురు గల్ఫ్ బాధిత కుటుంబాలతో అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. గల్ఫ్ కార్మికుల జీవన స్థితిగతులపై అడ్వయిజరీ కమిటీని త్వరలో వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. గల్ఫ్ ప్రవాసీ నాయకులు మంద భీంరెడ్డి, పరికిపండ్ల స్వదేశీ ఉన్నారు.

ఎలక్ట్రానిక్ యంత్రాలకు స్టాంపింగ్

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో తూనికలు కొలతల శాఖ అధికారులు జ్యువెల్లరీ దుకాణాలకు శుక్రవారం స్టాంపింగ్ నిర్వహించారు. శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో బంగారు దుకాణాల ఎలక్ట్రానిక్ యంత్రాలకు స్టాంపింగ్‌ను ఇన్స్‌పెక్టర్ రూపేశ్ ఆధ్వర్యంలో చేపట్టారు. మండలంలో 30 వరకు జ్యువెల్లరీ దుకాణాలుండగా, పది దుకాణాలకు స్టాంపింగ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను ఇన్స్‌పెక్టర్ పరిశీలించారు. గంగారాం తదితరులున్నారు.

ఎంఈవోకు సన్మానం

కోనరావుపేట: ఇటీవల మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మురళినాయక్‌ను శుక్రవారం బీజేపీ, బీజేవైఎం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మిర్యాల్‌కర్ బాలాజీ, పొన్నం తిరుపతి, మైలారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తామని మండల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డి అన్నారు. మండల వనరుల కేంద్రంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం



లక్ష్మణ్, డైరెక్టర్లను సన్మానిస్తున్న శాంతినగర్ వాసులు

వీర్నపల్లి: శాంతినగర్ గ్రామం సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ, మండల కాంగ్రెస్ నాయకుడు బానోతు రాజునాయక్, గ్రామస్తుల ఆధ్వర్యంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ శాంతినగర్ డైరెక్టర్ బానోతు కల్పన, మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, డైరెక్టర్లు భూక్య సంతోష్, భూక్య రాజేందర్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు తిరుపతి సన్మానించారు. బానోతు రాజు, ప్రకాశ్‌నాయక్ తదితరులున్నారు.

అన్నదానం.. మహాదానం



అన్నదానం కార్యక్రమంలో ఈవో వినోద్‌రెడ్డి, అధికారులు

వేములవాడ: అన్నదానం మహాదానమని, 1,251 రోజులుగా నిత్యం నిరుపేదలకు కడుపు నిండా భోజనం కల్పిస్తున్న మై వేములవాడ ట్రస్టు సభ్యులను అభినందించక తప్పదని ఆలయ ఈవో కొప్పుల వినోద్‌రెడ్డి అన్నారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్, ఆలయ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు మధు మహేశ్, గొంగళ్ళ రవికుమార్, రఫీక్, నటరాజు, పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



డిపాజిట్ బాండ్ అందిస్తున్న మిత్రులు

తంగళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన కొండ లక్ష్మీరాజం ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోగా.. బాధిత కుటుంబానికి అతడి బాల్య మిత్రులు అండగా నిలిచారు. 1999–2000 బ్యాచ్ పదోతరగతి స్నేహితులు శుక్రవారం రూ.1.50లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండును బాధిత కుటుంబానికి అందజేశారు.

కంప్యూటర్ ప్రింటర్ వితరణ

ఇల్లంతకుంట: గాలిపెల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ వితరణ చేశారు. 1989–90 పూర్వ విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు ఎం.పావనికి కంప్యూటర్ ప్రింటర్ ప్రదానం చేశారు. రూ.50వేల విలువైన వస్తువులను అందజేశారు.

లంబాడీల రాష్ట్ర ఇన్‌చార్జిగా నరేశ్

కోనరావుపేట: లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ఇన్‌చార్జిగా బానోతు నరేశ్‌నాయక్ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, చీఫ్ కోఆర్డినేటర్ రమేశ్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.



సిరిసిల్లటౌన్: మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కళ, సిబ్బంది తదితరులు



సిరిసిల్లటౌన్: నివాళి అర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తదితరులు



వేములవాడ: మున్సిపల్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్ సంపత్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది

కొండా లక్ష్మణ్‌కు నివాళి

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జిల్లాలో శుక్రవారం ఘనంగా జరిగాయి. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాపూజీ జీవితం అన్ని వర్గాలు, తరాలకు ఆదర్శమని కొనియాడారు. నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.
– సాక్షి నెట్‌వర్క్



బోయినపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో గీత తదితరులు



చందుర్తిలో నివాళి అర్పిస్తున్న నాయకులు, పద్మశాలీ సంఘం సభ్యులు



ముస్తాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు



తంగళ్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు



బోయినపల్లి: మార్కెట్ యార్డులో ఏఎంసీ చైర్మన్ ఎల్లేశ్‌యాదవ్ తదితరులు

రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం



వేములవాడరూరల్: మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడరూరల్: రైతన్నకు బాసటగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులు పండించిన పంటలను సగర్వంగా అమ్ముకునేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించారని పేర్కొన్నారు. రైతులకు ఉపయోగపడేలా జల యజ్ఞంతో సాగునీరందించారని తెలిపారు. మన ప్రాంతంలో ఆనాడు రూ.1,737కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారన్నారు. ఆర్డీవో రాజేశ్వర్, వైస్ చైర్మన్ కాంతారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, డైరెక్టర్లు తోట రాజు, రాజయ్య, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, అమృత, సీఈవో లక్ష్మణ్, మేనేజర్ సాయి పాల్గొన్నారు.

వేములవాడ: పోషణ్ అభియాన్‌లో భాగంగా పట్టణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. చిన్నారులు, తల్లులకు పోషక విలువలున్న ఆహారాలు పంపిణీ చేశారు.

వేధింపులకు గురి చేస్తున్న సిబ్బందిని తొలగించాలి



సిరిసిల్ల అర్బన్: మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

సిరిసిల్ల అర్బన్: పెద్దూరు గ్రీన్ నీడిల్ గార్మెంట్ కంపెనీలో మహిళా కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రశ్నించిన కార్మికులను పనుల నుంచి తొలగిస్తున్నారని మండిపడ్డారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్, గార్మెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తుల రమేశ్, కార్యదర్శి జిందం కమలాకర్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన 30 పడకల ఆసుపత్రిని వెంటనే నిర్మించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. ముస్తాబాద్ హమాలీ సంఘంలో కార్మికుల సమావేశం శుక్రవారం జరిగింది. నాయకులు రాజశేఖర్, గీస భిక్షపతి, రంగయ్య, కార్మికులు పాల్గొన్నారు.

కేటీఆర్ ఆత్మవిమర్శ చేసుకోవాలి



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వంపై అదే పనిగా విమర్శలు చేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్ ఆత్మవిమర్శ చేసుకొని మాట్లాడాలని, ఆత్మవంచనతో కాదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్లలో కాటన్ వస్త్ర పరిశ్రమతో పాటు అనుబంధ రంగాలైన సైజింగ్, వార్పిన్, డైయింగ్ పరిశ్రమలు నిర్వీర్యం చేసిన ఘనత బీఆర్‌ఎస్‌దేనన్నారు. సీఎంను విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదని అన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, కాముని వనిత, వైద్య శివప్రసాద్, ఆడెపు చంద్రకళ, రాగుల జగన్, ఆడెపు జగన్, యెల్ల లక్ష్మీనారాయణ, బైరినేని రాము, ప్రశాంత్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై, నాయకులు

రుద్రంగి: బడితండా గ్రామంలో శుక్రవారం హాఫ్ మారథాన్ 2024 పోస్టర్‌ను రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. బడితండా గ్రామంలో అక్టోబర్ 10న హాఫ్ మారథాన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 100, 800 మీటర్లు, 3కే, 5కే రన్ నిర్వహించనున్నట్లు, ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మహేందర్‌నాయక్‌ను అభినందించారు. రుద్రంగి ఏఎస్సై కన్నీరాంనాయక్, మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య, డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎవరిపై పోరాటం చేయాలో కేటీఆర్ చెప్పాలి



మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్ల అర్బన్: కార్మికులు ఎవరిపై పోరాటం చేయాలో కేటీఆర్ చెప్పాలని లాల్ బహుట చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి అన్నారు. పట్టణంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కేటీఆర్ పత్రికా సమావేశంలో మాటలను చూస్తుంటే విడ్డూరంగా ఉందని వాపోయారు. పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వం పైనా, లేక బీఆర్‌ఎస్ మీదా చెప్పాలని డిమాండ్ చేశారు. వేణు, ఎలిగేటి రాజు, సదానందం పాల్గొన్నారు.

నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టాలి



నిజామాబాద్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంఈవో

కోనరావుపేట: పాఠశాలల్లో విద్యార్థుల కోసం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో తయారు చేయాలని ఎంఈవో మురళినాయక్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జెడ్పీ హైస్కూల్, ఎంపీపీఎస్ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక పరిశీలించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు భూమేశ్, శేఖర్ తదితరులున్నారు.

వర్కర్ టు ఓనర్ పథకం ఏమైంది?

సిరిసిల్లటౌన్: తొమ్మిదిన్నరేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నేత కార్మికులకు ఇచ్చిన వర్కర్ టు ఓనర్ పథకం ఏమైంది కేటీఆర్ అంటూ సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సిరిసిల్ల నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రెండుసార్లు రాష్ట్ర మంత్రివర్గంలో కీలకంగా ఉన్నప్పుడే పద్మశాలీలకు ఏమి చేయని కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. రేషన్ డీలర్ల ప్రక్రియ ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించినా బీఆర్‌ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆడెపు చంద్రకళ, కాముని వనిత, కోడం అరుణ, సుధా, సౌన్య, రోజా పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫొటో ఎగ్జిబిషన్



పర్యాటక చిత్రాలను తిలకిస్తున్న విద్యార్థులు

చందుర్తి: మర్రిగడ్డ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడప రఘుపతిరావు పాత క్యాలెండర్ల నుంచి సేకరించిన 350 చిత్రాలతో శుక్రవారం ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. మండల విద్యాధికారి వినయ్‌కుమార్ ప్రారంభించారు. చిత్రాలను తిలకించి విద్యార్థులకు వివరించారు.

కళాశాలలో స్వాగతోత్సవం



విద్యార్థుల నృత్యం

రుద్రంగి: రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వాణి, అధ్యాపకులు రాజిరెడ్డి, రాజు, సుమన్, సునీత, కృష్ణ, నీరజ, నవత, నిహారిక, వేణు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ వలంటీర్ల నియామకం

సిరిసిల్లకల్చరల్: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మహతి మహిళా డిగ్రీ కళాశాలలో వలంటీర్ల నియామకం జరిగింది. రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ గుడ్ల రవి మాట్లాడుతూ.. స్వాతంత్య్రానికి పూర్వం నుంచి ప్రపంచ దేశాల్లో రెడ్‌క్రాస్ అందిస్తున్న సామాజిక సేవలను వివరించారు. కళాశాలలో సుమారు 30 మందికి రెడ్‌క్రాస్ సభ్యత్వాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ గెంట్యాల భూమేశ్, వేణుకుమార్, తాటిపాముల శివ, ఇరుకుల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలకు తల్లిదండ్రుల తోడ్పాటు అవసరం

సిరిసిల్ల ఎడ్యుకేషన్: విద్యార్థులకు పాఠశాలలో మంచి బోధన, పరీక్షలపై అవగాహన కల్పించి ఫలితాల సాధనకు కృషి చేస్తున్నా.. దానిలో తల్లిదండ్రుల తోడ్పాటు క్రియాశీలకమని శివనగర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాతూరి మహేందర్‌రెడ్డి అన్నారు. పాఠశాలలోని పదోతరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. స్టాఫ్ సెక్రటరీ కుమ్మరి మల్లేశం ఉపాధ్యాయులు రవీందర్, గోవిందరావు, శంకర్‌గౌడ్, సరిత, హజునాయక్, సంధ్యారాణి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలను పట్టించుకోని కేటీఆర్



మాట్లాడుతున్న ప్రకాశ్

సిరిసిల్లటౌన్: పద్మశాలీ సమాజానికి కాంగ్రెస్ మొదట్నుంచి సేవ చేస్తోందని పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఉంటూ సిరిసిల్లకు చుట్టపు చూపుగా వచ్చిపోయే కేటీఆర్ ప్రజా సమస్యలపై మాట్లాడటం విడ్డూరమన్నారు. కేటీఆర్ పద్మశాలీల బాధలు పట్టించుకోలేదని అన్నారు. నాయకులు వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్, యెల్లె లక్ష్మీనారాయణ, భీమారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల: సిరిసిల్ల పాత బస్టాండులో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. పార్కింగ్ స్థలం లేక వాహనదారులు రోడ్డుపై, దుకాణాల ముందు తమ వాహనాలను పార్క్ చేస్తున్నారు. ఫలితంగా బస్సులు, ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సిరిసిల్ల పాత బస్టాండులో పేమెంట్‌తో కూడిన ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
– డీకే స్వామి, సిరిసిల్ల

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
ప్రకాశ్‌రావు, సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్, సెల్ నంబరు: 9959225929

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

సమాచారం..

నేడు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం

రుద్రంగి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగాఖాన్ ఫౌండేషన్‌తో కలిసి నిర్వహించే స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించనున్నారు. విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.

నేడు మహాజన సభ సమావేశం

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ సమావేశం శనివారం ఉదయం సంఘ భవన ఆవరణలో నిర్వహించనున్నట్లు ఇల్లంతకుంట చైర్మన్ తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లకల్చరల్: వేములవాడలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 44 ఏళ్ల లోపున్న అభ్యర్థులు అక్టోబర్ 5 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. టీజీటీ, జనరల్ ఫౌండేషన్ కోర్సు, ఫీడ్స్ అండ్ ఫీడింగ్ ఆఫ్ లైవ్‌స్టాక్ ఖాళీలున్నాయని పేర్కొన్నారు.

నేడు కేసీఆర్‌నగర్‌లో వైద్యశిబిరం

తంగళ్లపల్లి: కేసీఆర్‌నగర్ డబుల్ బెడ్‌రూం సముదాయంలో శనివారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తంగళ్లపల్లి పీహెచ్‌సీ మెడికల్ అధికారిణి స్నేహ ఒక ప్రకటనలో తెలిపారు.

నాటుసారా పట్టివేత

గంభీరావుపేట: నాగంపేట, లింగన్నపేట, లక్ష్మీపూర్ తండాల్లో నాటుసారా తయారీకి కావాల్సిన ముడిసరుకుల రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఎక్సైజ్ అధికారులు శుక్రవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా.. ఓ కారులో 50 కిలోల బెల్లం, 10 కిలోల పటిక, ఐదు లీటర్ల గుడుంబా లభ్యమైందని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. మాచారెడ్డికి చెందిన అజ్మీర నాజంపై కేసు నమోదు చేశామన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర సన్నిధిలో శుక్రవారం భక్తుల సందడి కనిపించింది. సాయంత్రం 6 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	10	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	03	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	03	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	10	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	12	448
పార్వతీపురం స్పెషల్	10	672
పార్వతీపురం సాధారణ	10	336

– వేములవాడ

చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్సై గణేశ్

ముస్తాబాద్: పోక్సో చట్టాలపై విద్యార్థులకు ఎస్సై గణేశ్ శుక్రవారం అవగాహన కల్పించారు. బందనకల్, వెంకట్రావుపల్లె ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడారు. చుట్టుపక్కలున్నవారు ఎవరైనా బ్యాడ్ టచ్ చేస్తే వెంటనే తల్లిదండ్రులకు తెలపాలన్నారు.

ఉత్సవాల నిర్వహణకు భూమిపూజ



సిరిసిల్ల మార్కెట్ ఏరియాలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు

సిరిసిల్ల: గాంధీనగర్ మార్కెట్ ఏరియాలో శ్రీతుల్జా భవాని సేవాసమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు శుక్రవారం భూమిపూజ చేశారు. గౌరవ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, నిర్వాహకులు శ్రీరాముల రవీందర్, సాప పురుషోత్తం, గజభీంకార్ నారాయణ, అన్నల్‌దాస్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మండపానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న తంగళ్లపల్లి జగదాంబ సేవాసమితి

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని 12వ వార్డులో జగదాంబ సేవాసమితి ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేయబోయే మండపానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అంకారపు లక్ష్మీ–వైకుంఠం దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, సింగిల్విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగంపేటలో వీవో సమావేశం



వీర్నపల్లి: రంగంపేట గ్రామంలో మహిళా సంఘాల సమావేశం శుక్రవారం ఏపీఎం నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఏ సుమలత 2018 నుంచి ఇప్పటివరకున్న లెక్కలను సభ్యులకు వివరించారు. సంఘ సభ్యులు ఆమోదించారు. గ్రామంలో గిరిజనులకు ప్రత్యేక వీవోను ఏర్పాటు చేయాలని ఏపీఎంను కోరారు. సీసీ రాధ, శ్రీనిధి మేనేజర్ బాబు, వీవో అధ్యక్షురాలు సంతోష, సీఏలు, మహిళా సంఘాల అధ్యక్షురాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.